క్లుప్తంగా

బోస్ పరామర్శ



విశ్వనాథరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బోస్ తదితరులు

కె.గంగవరం: మండలంలోని బ్రహ్మపురి మాజీ సర్పంచ్, సొసైటీ అధ్యక్షుడె మంతెన విశ్వనాథరాజు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. బ్రహ్మపురి సర్పంచ్‌గా, గ్రామ సొసైటీ అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం వ్యవహరించి గ్రామాభివృద్ధికి, సొసైటీ పురోగతికి నిస్వార్థ సేవలందించారు. ఆయన మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను బుధవారం రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోస్, విశ్వనాథరాజు సర్పంచ్‌లుగా ఆ రోజుల్లో గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి



గీతాంజలి మృతి కారకులైన వారిని శిక్షించాలని నినదిస్తున్న శ్రీను తదితరులు

రామచంద్రపురం: తన కుటుంబానికి జరిగిన మేలును సంతోషంతో చెప్పిన ఒక అమాయకురాలైన బీసీ మహిళ గీతాంజలిని సోషల్ మీడియాలో వెంటాడి వేధించి ఆమె మృతికి కారకులైన టీడీపీ, జనసేన ముష్కరులను వెంటనే కఠినంగా శిక్షించాలని పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు దార్ల శ్రీనివాస్, తదితర సంఘం నేతలు డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టింగ్‌లతో వేధించి గీతాంజలి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు గీతాంజలి మృతికి కారకులైన వారిని శిక్షించాలని నినాదాలు చేశారు. స్వర్ణకార సంఘం జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురారి సురేష్, జిల్లా స్వర్ణకార సంఘ ఉపాధ్యక్షుడు అనుపోజు రాజు, అనుపోజు మణికంఠ, పట్టణ సంఘ కార్యదర్శి కొప్పోజు వరబాబు, నవర చిన్న, కొనినా ప్రసాద్, మత్తుర్తి కిరణ్, అమలాపురపు కుమార్, కాల్దారి రాజు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సాయుధ బలగాల కవాతు



అంగరలో కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

కపిలేశ్వరపురం: అంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగర, పడమర ఖండ్రిక, టేకి గ్రామాల్లో బుధవారం కేంద్ర ప్రభుత్వ సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. మండపేట సీఐ శ్రీధర్, ఎస్సై అందే పరదేశి మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని కల్పించేందుకు కవాతు చేశామన్నారు. ఓటు వేయడమనేది రాజ్యాంగ కల్పించిన హక్కు అని, ఓటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయకుండా ప్రజలు సహకరించాలన్నారు.

ఎమ్మెల్యే వేగుళ్ల పరామర్శ

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట పట్టణంలో ఇటీవల మరణించిన దుగ్గిరాల లక్ష్మి, రహదారి ప్రమాదంలో మృతి చెందిన 15వ వార్డుకు చెందిన కొమ్మిశెట్టి వెంకటేష్ కుటుంబాల సభ్యులను బుధవారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, టీడీపీ నాయకులు ఉన్నారు.

అర్తమూరులో ప్రత్యేక హోమం



అర్తమూరులో పుణ్య నదీ జలాలతో బులిస్వామిరెడ్డి తదితరులు

కపిలేశ్వరపురం (మండపేట): అర్తమూరులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిత్య పూజలు, ఉద్యోగార్థుల క్షేమం కోరుతూ ప్రత్యేక హోమం నిర్వహించారు. స్వామిని విశేషంగా అలంకరించారు. పుణ్య నదీ జలాలతో స్వామిని అభిషేకించారు. శ్రీవారి భక్తమండలి చైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, విజయభాస్కరరెడ్డి దంపతులు, ఎంపీటీసీ మండ గోవింద రెడ్డి పాల్గొన్నారు.

వేసవి నేస్తాలను కాపాడుకుందాం

- తరిగిపోతున్న వృక్ష సంపద, చెరువులు
- వాటి సంరక్షణ అందరి బాధ్యత
- భవిష్యత్ తరాలకు ఇదే బోధించాలి



చెట్లు, కాలువలతో ప్రకృతి సిద్ధంగా ఉన్న కపిలేశ్వరపురం లాకులు ప్రాంతం

కపిలేశ్వరపురం: ఎండలు మండుతున్నాయి. మరో పది రోజుల్లో ఎండల తీవ్రత పెరుగుతుందన్న ప్రకృతి నేస్తాలైన చెట్టు, చెరువు తదితర పర్యావరణ పరిరక్షణ చర్యలు పట్టాలి. ప్రకృతి ఒడిలో ఒదిగిన చెట్లు, సెలయేళ్లు, నది, సముద్రాలను తదితర శక్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇది భవిష్యత్ తరాలా వారికి బోధించాలి.


నేలమట్టమవుతున్న వృక్ష సంపద

తాతపూడి కాలిబాట వంతెన వద్ద సుమారు రెండు వందల సంవత్సరాలు నీడనిచ్చిన రావి చెట్టు కొన్నేళ్ల క్రితం సహజసిద్ధంగా నేలకూలింది. అంగర– కపిలేశ్వరపురం, రామచంద్రపురం –కోటిపల్లి ఇలా అనేక రహదారుల వెంబడి భారీ వృక్షాలు కాలం చెల్లడంతో తరచూ నేలమట్టమవుతున్నాయి. అయితే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలి. అది అందరి బాధ్యతగా తీసుకోవాలి.

కనుమరుగవుతున్న చెరువులు

అంగర, కపిలేశ్వరపురం, టేకి తదితర గ్రామాల్లోని చెరువులు చేపల సాగుతో అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. నివాస ప్రాంతాల్లోని చెరువులు ఆక్రమణలకు గురై భవనాలు వెలిశాయి. చెరువు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నెలవు. తరతరాలుగా మానవుని గొంతు తడిపింది ఆ చెరువే. వర్షం వచ్చినప్పుడు నిండిన చెరువు మానవులకు, పశువులకు తాగునీరందించేది. నీరు తాగేందుకు పక్షులు వందల సంఖ్యలో చెరువు గట్లపైనా సమీపాన ఉన్న చెట్లుపైనా సంచరించేవి. ఇప్పుడు వాటి జాడ కనిపించడంలేదు. చెరువులు చెరువులుగా ఉండడంలేదు.

ఇల్లు, రహదారి నిర్మాణాలకు అడ్డు వచ్చాయనో.. వాస్తుకు విరుద్ధంగా ఉందనో.. రాలుతున్న ఆకులను ఊడ్చే ఓపికలేదనో.. భవనం సుందర దృశ్యానికి అడ్డుగా ఉందనో.. ఇలా అనేక కారణాలతో చెట్లను నరికేస్తున్నారు. అలాగే చెరువులను కబ్జా చేస్తున్నారు. ఇది మానవాళికి ప్రమాదం తెచ్చి పెడుతుంది. వాటిని మనందరం కాపాడుకోవాలి. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి. వాటి అభివృద్ధికి కృషి చేయాలని భావితరాలకు తెలియజేయాలి.



తాతపూడిలో ఉన్న రావి చెట్టు (ఫైల్)

రెండు నియోజకవర్గాల్లో ప్రభుత్వ కృషి ఇలా..

అమృత్ సరోవర్ ట్యాంకు పేరుతో కేంద్ర ప్రభుత్వం 2022లో జిల్లాకు 75 చెరువులు చొప్పున మంజూరు చేసింది. గట్లపై మొక్కలు నాటి, సిమెంట్ బెంచులను అమర్చి పార్కులుగా అభివృద్ధి చేసింది. అందులో భాగంగా కపిలేశ్వరపురం మండలం నేలటూరు, రాయవరం మండలం వెంటూరు, రామచంద్రపురం మండలం మాలపాటు చెరువులను అభివృద్ధి చేశారు. 2023లో మండలానికి నాలుగు చెరువులు చొప్పున మంజూరు చేశారు. చెరువులను ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పచ్చ తోరణం పేరుతో రహదారులు వెంబడి, ప్రభుత్వ ఖాళీ ప్రదేశాల్లో ఫలప్రదమైన మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టింది. 2022లో కపిలేశ్వరపురం మండలం నిడసనమెట్టలో 200, రాయవరం మండలం కురకాలపల్లి, వెంటూరు నదురుబాద, వి.సావరం గ్రామాల్లో 1,140, కె.గంగవరం మండలం దంగేరు, యండగండిలలో 260 మొక్కలు, కాజులూరు మండలంలో 1,660 మొక్కలను నాటారు.

పర్యావరణ ప్రమాదాన్ని గుర్తించాలి



ఆధునికత పేరుతో విశాలమైన ప్రకృతి నేస్తాలు కనుమరుగు చేస్తున్నారు. అది తాత్కాలికంగా అవసరమనిపించినా భవిష్యత్ తరాలవారికి చాలా ప్రమాదకరం. గ్రామాల్లోనైనా, పట్టణ ప్రాంతాల్లోనైనా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉంది. చిన్నారులచే మొక్కలకు నీరుపోయడాన్ని అలవాటుగా చేయడం బాధ్యతను పెంచుతుంది.

– గారపాటి వీరన్నాయుడు, సామాజిక కార్యకర్త



అంగర చేనేత కాలనీలో చెట్ల చెంత ఉన్న సెంటర్

'గడప గడపకూ' నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం



రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీటీసీ మధు

కపిలేశ్వరపురం: గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో పలు గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైన్లు నిర్మిస్తున్నారు. అచ్యుతాపురం గ్రామ శివారు సత్యనారాయణపురంలో రూ.8 లక్షలతో సీసీ రహదారిని నిర్మించారు. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు ఎంపీటీసీ సభ్యులు పలివెల మధు, పీఏసీఎస్ చైర్మన్ చుండ్రు అమ్మన్న, స్థానిక నివాసితులు కామాడి శ్రీను, మత్సా వీరబాబు, పెమ్మాడి కామేశ్వరరావు, కామాడి లక్ష్మణుడు, మత్సా కూనరాజు కృతజ్ఞతలు తెలిపారు.

ఆడుదాం ఆంధ్రా టీంకు సత్కారం



ఆడుదాం ఆంధ్రా విజేతలను సత్కరించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

రామచంద్రపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ద్రాక్షారామ సచివాలయం నుంచి మహిళా విభాగంలో క్రికెట్‌లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచిన వారిని ద్రాక్షారామ సచివాలయం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పాలకర్గ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన

- ఎంపీ బోస్, కో ఆర్డినేటర్ సూర్యప్రకాష్
- దుగ్గుదుర్రు, కాజులూరుల్లో మూడు సచివాలయాల ప్రారంభం



కాజులూరులో సచివాలయ భవనాన్ని ప్రారంభం చేస్తున్న ఎంపీ సుభాష్‌చంద్రబోస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ సూర్యప్రకాష్

కాజులూరు: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే సంక్షేమ అందుతుందని రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. మండలంలోని దుగ్గుదుర్రులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనానికి, కాజులూరు గ్రామ సచివాలయం-1, కాజులూరు గ్రామ సచివాలయం-3, భవనాలకు బుధవారం ఎంపీ బోస్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్‌లు సంయుక్తగా ప్రారంభోత్సవాలు చేశారు. దుగ్గుదుర్రులో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కార్యాలయంలో చేయించుకోవలసిన ఏ చిన్న పనికైనా ప్రజలు జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అన్ని శాఖల అధికారులను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచారన్నారు. ప్రభుత్వం నుంచి జరగాల్సిన ప్రతి పని వలంటీర్ల ద్వారా సచివాలయ ఉద్యోగుల ప్రజల వద్దకు వచ్చి పూర్తి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గత తెలుగుదేశం హయాం నుంచి పాతుకుపోయిన దళారీ వ్యవస్థకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెల్లుచీటి పలికారన్నారు. గత పాలనలో అరకొరగా వచ్చే ప్రభుత్వ పథకాలు సైతం జన్మభూమి కమిటీ సిఫారసుల మేరకు టీడీపీ కార్యకర్తలకే ఇచ్చేవారని సామాన్యులకు న్యాయం జరగాలంటే దళారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. అయితే జగనన్న ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నీ పారదర్శకంగా అమలుచేస్తున్నారని పార్టీలు, వర్గవిభేదాలకు తావివ్వకుండా ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా వివిధ పథకాల లబ్ధి మొత్తం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమవుతుందన్నారు. అవ్వా, తాతలకు, వికలాంగులకు వలంటీర్లు ద్వారా పింఛను సొమ్ములు, రేషన్ బియ్యం నేరుగా వారి ఇళ్లకే అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దండంగి సరోజని, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, కదా నాగరాజు, రామశేఖర్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ పెంకే సత్యనారాయణ, యాళ్ళ సత్తిబాబు, కుయ్యేరు, ఉప్పుమిల్లి సర్పంచ్లు పిల్లి కృష్ణమూర్తి, పెంకే సత్తిబాబు, మండల గృహసారదుల కమిటీ చైర్మన్ చింతపల్లి నాగేంద్రప్రసాద్, పోతు శ్రీనువాసు, పోలినాటి సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కె.గంగవరంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న వట్టికూటి రాజశేఖర్

కె.గంగవరం: ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, రాజానగరం పరిశీలకుడు వట్టికూటి సూర్యచంద్ర రాజశేఖర్ అన్నారు. మండలంలోని కె.గంగవరంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గురించి వివరించి పత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ అందించాలనే ఉద్దేశంతో నవరత్నపథకాలు ప్రవేశపెట్టిందని దానిలో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా మధ్యవర్తిత్వం లేకుండా అందిస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ పథకం అందాలన్నా, సమస్య పరిష్కారం కావాలన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎవరి వద్దకు వెళ్లకుండా ఎవరి రికమండేషన్ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయన్నారు. సమస్యలు ఉంటే ఆయా గ్రామ సచివాలయాల్లోని సిబ్బందికి చెప్పినా, ఆ కుటుంబం పరిధిలోని వలంటీర్ దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రానున్న కాలంలో ప్రతి ఒక్కరికీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ కోటి లక్ష్మీ నరసమ్మ, యువజన నాయకులు జత్తుక శ్యాంప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు ఈదర రమేష్, పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వలంటీర్లకు ఘన సత్కారం



ద్రాక్షారామలో సేవారత్న గ్రహీత జహరాను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

రామచంద్రపురం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న వలంటీర్లకు ద్రాక్షారామ గ్రామ సచివాలయం వద్ద బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వలివేటి సూర్యసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశంలోనే గ్రామ సచివాలయ వ్యవస్థలను నెలకొల్పిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సేవా దృక్పథంతో వలంటీర్లు అందిస్తున్న సేవలకు వెలకట్టలేమన్నారు. ప్రభుత్వం వారికి నెలనెలా రూ.5 వేల గౌరవ వేతనం అందించడంతో పాటు ఈ ఏడాది వలంటీర్లకు వందనంలో భాగంగా సేవావజ్ర అవార్డు గ్రహీతలకు రూ.40 వేలు, సేవా రత్న అవార్డు గ్రహీతలకు రూ.30 వేలు, సేవామిత్ర అవార్డు గ్రహీతలకు రూ.15 వేలు అందించడం జరిగిందన్నారు. ద్రాక్షారామ గ్రామ సచివాలయంలో సేవారత్న అవార్డు పొందిన మహ్మద్ అమర్ జహరాను, సేవామిత్ర అవార్డు అందుకున్న మిగిలిన 48 వలంటీర్లను దుశ్శాలువాతో సత్కరించి ప్రభుత్వం తరఫున వచ్చిన మెమెంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. సేవా రత్న అవార్డు గ్రహీత జహరా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముస్లింలుగా కులధ్రువీకరణ పత్రాలు పొందాలంటే ఎన్నో పాట్లు పడేవారమన్నారు. 6 కిలోమీటర్ల దూరంలోని రామచంద్రపురం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తానే ఎంతో మందికి కులధ్రువీకరణ పత్రాలు తన చేతుల మీదుగా ఇంటికి పట్టుకుని వెళ్లి ఇవ్వడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. అదే విధంగా వృద్ధులకు పింఛన్లు ఇస్తుంటే వారు ఆనందంతో ఇస్తున్న దీవెనలు ఎంతో తృప్తిని కలిగిస్తున్నాయన్నారు. అటువంటి వలంటీర్ వ్యవస్థలో తనను భాగస్వామ్యం చేసినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానన్నారు. ప్రజలకు ఎనలేని మేలు చేస్తున్న జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలవాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అహ్మద్ అలీషా(బాబ్జీ), వార్డు సభ్యులు డేగల వెంకటరమణ, యండమూరి ఈశ్వరరావు, సాక్షి పద్మనాభం, నున్న కల్యాణ్, వీఆర్వో సాయిబాబు, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం మళ్లీ జగనే రావాలి



కాజులూరులో కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న పిల్లి సూర్యప్రకాష్

కాజులూరు: రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కాజులూరులో నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాస్ తదితరులు పర్యటించి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద మహిళలు, వృద్ధులను సూర్యప్రకాష్ ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందుతున్నది లేనిది ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నూరుశాతం అమలు చేయడంతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎన్నికలలో ప్రకటించిన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. భారతదేశం మొత్తం మీద ఇంత భారీ ఎత్తున పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలందరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని సగటున ప్రతి కుటుంబానికి వివిధ పథకాల ద్వారా రూ.లక్ష నుంచి రూ.మూడు లక్షల వరకూ లబ్ధి చేకూరుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని పథకాలను పొందగలుగుతారన్నారు. పార్టీ విజయాలకు కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంసీ చైర్మన్ పండుల గోవిందరాజు, వంగా రంగా, యాళ్ల ధనరాజు, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పెంకే వెంకటరమణ, కట్టా అప్పన్న, మాత నూకరావు, దండంగి చిన్నారావు, మేకన శ్రీను, జొన్నకూటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



కేదారిలంకలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం: కేదారిలంక గ్రామ ఉపసర్పంచ్ యర్రంశెట్టి సత్యనారాయణ, టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం రాత్రి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డి, ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పోలిశెట్టి గణేష్, నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు, మద్దింశెట్టి దొరబాబు ఆధ్వర్యంలో 30 మంది వైఎస్సార్ సీపీలో చేరగా వారికి ఎమ్మెల్సీ తోట పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో ఉప సర్పంచ్ సత్యనారాయణతో పాటు యర్రంశెట్టి గోపి,బరిశెట్టి శ్రీను, యర్రంశెట్టి చంద్రశేఖర్, బరిశెట్టి అన్నవరం, యర్రంశెట్టి శ్రీనివాసరావు, వినుకొండ వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి ధనరాజ్, సాదా గోవింద్, యర్రంశెట్టి భరతయ్య, యేరుబండి బాబి, గంటా గంగాధర్, అన్యం ఏసుబాబు తదితరులున్నారు. పార్టీలో చేరినవారికి మంచి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు భరోసా ఇచ్చారు.

వైఎస్సార్ సీపీతోనే కేశవరం అభివృద్ధి

కపిలేశ్వరపురం (మండపేట): వైఎస్సార్ సీపీతోనే కేశవరం గ్రామం అభివృద్ధి అవుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు అన్నారు. గ్రామంలో బుధవారం ఇంటింటి పర్యటన చేస్తూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో గ్రామానికి జరిగిన మేలును వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అన్నందేవుల కృష్ణ, ఆర్బీకే చైర్మన్ అన్నందేవుల చంద్రరావు, నాయకులు అల్లంపల్లి కిశోర్, తుపాకుల ప్రసన్నకుమార్, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బందెల సాయిరామ్, జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి అబ్బిరెడ్డి వీర్రాజు, నాయకులు మన్నే భూషణం, పెదపాటి శివయ్య, పరిమి శ్రీను, పెదపాటి కనకం, పురంశెట్టి శ్రీను, కూసు అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో బోరు నిర్మాణ పనులు

కపిలేశ్వరపురం: కోరుమిల్లి శ్మశాన వాటికలో బుధవారం బోరు నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. శ్మశాన వాటిక నిర్మాణానికి రూ.15 లక్షలు నిధులను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మంజూరు చేయించారు. మండల పరిషత్ నిధులతో బోరు నిర్మాణం చేపడుతుండగా పనులను మాజీ సర్పంచ్ సలాది వీరబాబు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు పరిశీలించారు.

'పోషణ్ పక్వాడా'తో ఆరోగ్యం మెరుగు



వెదురుమూడిలో మాట్లాడుతున్న సీడీపీఓ గజలక్ష్మి

కపిలేశ్వరపురం: ఐసీడీఎస్ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్వాడా పథకం ద్వారా సామాజిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఐసీడీఎస్ కపిలేశ్వరపురం ప్రాజెక్టు అధికారిని అధికారి గజలక్ష్మి అన్నారు. వెదురుమూడి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు సక్కా సింహాచలం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను అభినందించారు. సీడీపీఓ గజలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 27 వరకూ పోషణ పక్వాడా కార్యక్రమాలను ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ జరుపుతామన్నారు. కార్యక్రమంలో ఎం.జానకి తదితర అంగన్‌వాడీలు, చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలు, వైద్య ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం



రాయవరంలో లబ్ధిదారులతో యువనేత పృథ్వీరాజ్, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు

రాయవరం: రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలన్నీ వారి పేరుపై అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ పేర్కొన్నారు. రాయవరంలో బుధవారం వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమాన్ని గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి అధ్యక్షతన చేపట్టారు. సమావేశంలో పార్టీ యువనేత పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణలు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలందరికీ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏడాదికి రూ.18,750 వంతున నాలుగు విడతల్లో రూ.75 వేలు వంతున అందజేశారన్నారు. వైఎస్సార్ చేయూత పథకం కింద 402 మందికి రూ.75,37,500లు, వైఎస్సార్ ఆసరా పథకం కింద 154 మందికి రూ.1,54,98,805లు అందజేశారు. నాలుగు విడతల్లో ఇప్పటి వరకు రూ.6,19,95,220లు అందజేసినట్టు వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మహమ్మద్ నాజర్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఫులగం శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల సేవాదళ్ చైర్మన్ వెలగల సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు నల్లమిల్లి వెంకటరెడ్డి, తాడి రామచంద్రారెడ్డి, పడాల కమలారెడ్డి, అడ్డూరి పెదసూరిబాబు తదితరులు పాల్గొన్నారు.